# కొలతలు

1. **బ్రిటిష్ పద్ధతి అని దీన్ని పిలుస్తారు?**

   1) CGS  2) M.K.S  3) F.P.S  4) S.I

2. **విద్యుత్ ప్రవాహ తీవ్రతకు S.I. ప్రమాణం?**

   1) కెండెల్లా  2) కెల్విన్  3) ఆంపియర్  4) కులూంబ్

3. **గ్రహ దూరాలను, నది వెడల్పును కొలవడానికి ఉపయోగించే పద్ధతి?**

   1) గ్రాఫ్ పద్ధతి  2) త్రిభుజీకరణ పద్ధతి
   3) సర్వే గొలుసు పద్ధతి  4) ఏదీ కాదు

4. **వెర్నియర్ స్కేలు కనీస కొలత?**

   1) 0.01 సెం.మీ.  2) 0.01 మీ.  3) 0.1 మీ.  4) 0.001 సెం.మీ.

5. **స్థిర ఘనపరిమాణం గల ద్రవాలను ఒక పాత్ర నుంచి మరియొక పాత్రలోకి మార్చడానికి ఉపయోగించే పరికరం?**

   1) బ్యూరెట్  2) పిపెట్టు  3) కొలజాడి  4) పరీక్షనాళిక

6. **రైల్వేస్టేషన్‌లలో ఉపయోగించే త్రాసు?**

   1) సున్నితపు త్రాసు  2) సామాన్య త్రాసు  3) త్రిదండ త్రాసు  4) ప్లాట్‌ఫాం కాటా

7. **1 సెం.మీ. = ———— మి.మీ.**

   ఎ) 10  బి) 100  సి) 1000  డి) 10000

8. **C.G.S. పద్ధతిలో పొడవుకు ప్రమాణం?**

   1) మీటర్  2) సెంటీమీటరు  3) గ్రాము  4) సెకను

9. **అత్యంత కచ్చితంగా కాలాన్ని కొలిచే సాధనాలు?**

   1) నీడ గడియారం  2) గోడ గడియారం
   3) పరమాణు గడియారం  4) నీటి గడియారం

10. **సున్నితపు త్రాసులో డోలనాలు తగ్గి సూచిక నిలిచే స్థానం పేరు?**

    1) పరివర్తన స్థానం  2) శూన్య విరామ స్థానం
    3) విరామ స్థానం  4) హెచ్చు విరామ స్థానం

11. **1 లీటరు =**

    1) 1మీ$^3$  2) 100 సెం.మీ$^3$
    3) 1000 సెం.మీ$^3$  4) $10^6$ సెం.మీ$^3$

12. **ఒక ఘ. సెం.మీ.**

    1) $10^{-6}$ mt$^3$  2) $10^6$ mt$^3$  3) $10^{-4}$ m$^3$  4) $10^4$ mm$^3$

13. **1 ఆంగ్‌స్ట్రామ్ = ——— మీటర్లు**

1) $10^{-5}$ 2) $10^{-7}$ 3) $10^{-10}$ 4) $10^{-12}$

14. **Z.R.P కన్న తక్కువ విరామ స్థానానికి పేరు?**

1) R.P 2) L.R.P 3) T.P 4) H.R.P

15. **బాక్టీరియా లాంటి సూక్ష్మజీవులు పొడవులను తెలిపేందుకు, పరమాణు వ్యాసార్థాలను తెలిపేందుకు ఉపయోగించే కొలత?**

1) మీటర్ 2) సెం.మీ. 3) మిల్లీమీటర్ 4) ఆంగ్‌స్ట్రామ్

16. **వెర్నియర్ కాలిపర్స్‌లో మొత్తం వెర్నియర్ విభాగాల సంఖ్య?**

1) 9 2) 10 3) 12 4) 100

17. **కాంతి ఉద్దీపన తీవ్రతకు ప్రమాణం?**

1) ల్యూమెన్ 2) కెండెల్లా 3) కెల్విన్ 4) ఆంపియర్

18. **ఉష్ణోగ్రతకు S.I. పద్ధతిలో ప్రమాణం?**

1) ల్యూమెన్ 2) కెల్విన్ 3) కెండిల్లా 4) ఆంపియర్

19. **గాజు పలక మందంలో, తీగ వ్యాసాలను కనుగొనడానికి ఉపయోగించే పరికరం?**

1) స్ఫెరామీటర్ 2) స్కేలు 3) వెర్నియర్ కాలిపర్స్ 4) స్క్రూగేజి

20. **ఒక మాధ్యమిక సౌర దినం?**

1) 86400 సెకన్లు 2) 8640 సెకన్లు 3) 864 సెకన్లు 4) 1/86400 సెకన్లు

21. **కింది వాటిలో ఉత్పన్న రాశి?**

1) పొడవు 2) వైశాల్యం 3) ద్రవ్యరాశి 4) కాలం

22. **సున్నపురాయి ఘనపరిమాణం కనుగొనడానికి ఉపయోగించేది?**

1) నీరు 2) కిరోసిన్ 3) రెండూ 4) ఏదీ కాదు

23. **స్ప్రింగ్ త్రాసును కనుగొన్న శాస్త్రవేత్త?**

1) న్యూటన్ 2) గెలీలియో 3) రాబర్ట్‌హుక్ 4) కెల్విన్

24. **బంగారు తారతమ్య సాంద్రత?**

1) 8.9 2) 13.6 3) 19.3 4) 0.8

25. **ద్రవాల తారతమ్య సాంద్రతను నిర్ణయించడానికి దీన్ని ఉపయోగిస్తారు?**

1) బ్యూరెట్ 2) పిపెట్టు 3) కొలజాడి 4) సాంద్రత బుడ్డీ

**KEY**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 2 | 4) 1 | 5) 2 | 6) 4 | 7) 1 |
| 8) 2 | 9) 3 | 10) 3 | 11) 3 | 12) 1 | 13) 3 | 14) 2 |
| 15) 4 | 16) 2 | 17) 2 | 18) 2 | 19) 4 | 20) 1 | 21) 2 |
| 22) 2 | 23) 3 | 24) 3 | 25) 4 | | | |

# మన విశ్వం గురుత్వాకర్షణ

1. భూకేంద్రక సిద్ధాంతమును ప్రతిపాదించినది ---
2. టాలెమీ సిద్ధాంతము ప్రకారం గ్రహాలన్నీ --- చుట్టు తిరుగుతాయి.
3. సూర్యకేంద్రక సిద్ధాంతమును ప్రతిపాదించినది -------
4. కోపర్నికస్ సిద్ధాంతము ప్రకారం గ్రహాలన్నీ ---------- చుట్టు తిరుగుతాయి.
5. చంద్రుడు భూమి చుట్టు ఒకసారి తిరగడానికి ------- రోజులు పడుతుంది.
6. భూమికి, చంద్రుడికి మధ్య గల దూరము ----
7. విశ్వంలోని అన్ని వస్తువులు ఇతర వస్తువులను పరస్పరం ఆకర్షించుకొనే బలాన్ని ---- అంటారు.
8. విశ్వ గురుత్వాకర్షణ స్థిరాంకము (G) విలువ ------
9. గురుత్వాకర్షణ స్థిరాంకము ---------- వర్తిస్తుంది.
10. స్వేఛ్ఛా పతన వస్తువుకు గురుత్వాకర్షణ బలము వలన ఏర్పడు త్వరణమును ---- అంటారు.
11. గురుత్వ త్వరణము (g) ప్రమాణాలు ----
12. G మరియు g ల మధ్య సంబంధము ----
13. కోపర్నికస్ సిద్ధాంతము ప్రకారం గ్రహాలన్నీ సూర్యునిచుట్టు ----- కక్ష్యలో తిరుగుతాయి.
14. గ్రహ గమన నియమాలను ప్రతిపాదించినది ----
15. భూమి దిశగా చంద్రునికి ఉండే త్వరణం ------
16. G ప్రమాణాలు ----
17. వస్తువు h ఎత్తులో ఉన్నపుడు గురుత్వ త్వరణం విలువ ---
18. భూమి ద్రవ్యరాశి ----
19. భూమి ప్రభావ ద్రవ్యరాశి ---
20. భూమి వ్యాసార్థం ----
21. గనిలో d దూరం వెళ్ళినపుడు g విలువ ----
22. గురుత్వ త్వరణము ----- పై ఆధారపడదు.
23. భూ వ్యాసార్థములో సగానికి సమానము అయిన ఎత్తు వద్ద గురుత్వ త్వరణము విలువ ----
24. భూ కేంద్రము వద్ద గురుత్వ త్వరణము విలువ ------
25. గురుత్వ త్వరణము ధృవాల వద్ద ----
26. 100 కి.గ్రా, 1200 కి.గ్రా ద్రవ్యరాశులున్న రెండు కార్లు 5 మీ. దూరంలో వున్నపుడు వాటి మధ్యనున్న గురుత్వాకర్షణ బలం ---
27. గురుత్వ త్వరణము భూమధ్యరేఖ వద్ద ------
28. ఒక ప్రాంతంలో g విలువలో కలుగు మార్పులను కనుగొనుటకు ---- ఉపయోగిస్తారు.
29. ఒక వస్తువులో గల పదార్థ పరిమాణమును --- అంటారు.
30. ఒక వస్తువుపై గల భూమ్యాకర్షణ బలాన్ని --- అంటారు.
31. భారము w = -----
32. చంద్రుని మీద వస్తు భారము భూమిమీద ఉన్న భారంలో --- వంతు.
33. విశ్వంలో ఎక్కడైనా ఒక వస్తువు ------- మారదు.
34. భారమునకు S.I. పద్ధతిలో ప్రమాణాలు ----
35. 10 కి.గ్రా. ద్రవ్యరాశి గల వస్తువు మీద పనిచేయు గురుత్వాకర్షణ బలము -------
36. 400 గ్రా ద్రవ్యరాశి గల రాయి బరువు ---
37. ఒక వస్తువు భారము తెలుసుకొనేందుకు ---- సూత్రము ఉపయోగ పడును.
38. ఒక స్ప్రింగు పొడవులోని పెరుగుదలకు, దాని మీద పనిచేసే బలానికి గల సంబంధాన్ని --- సూత్రం తెలియజేస్తుంది.
39. కెప్లర్ నియమాన్ని బట్టి గ్రహము సూర్యునిచుట్టు ---- కక్ష్యలో తిరుగును.

## జతపరుచుము

| | గ్రూపు : ఎ | | | గ్రూపు : బి |
|---|---|---|---|---|
| 40. | భూమ్యాకర్షణ బలం | (   ) | ఎ) | టాలెమీ |
| 41. | పదార్థ పరిమాణం | (   ) | బి) | G |
| 42. | భూకేంద్రక సిద్ధాంతము | (   ) | సి) | ద్రవ్యరాశి |
| 43. | సూర్యకేంద్రక సిద్ధాంతము | (   ) | డి) | భారం |
| 44. | గురుత్వ త్వరణ ప్రమాణము | (   ) | ఇ) | మీ/సె$^2$ |
| | | | ఎఫ్) | కోపర్నికస్ |

| | | | | |
|---|---|---|---|---|
| 45. | భూమి ద్రవ్యరాశి | (   ) | ఎ) | 1.67 మీ/సె$^2$ |
| 46. | భూమి వ్యాసార్థం | (   ) | బి) | $6.67 \times 10^{-11}$ న్యూ.మీ$^2$/ సె$^2$ |
| 47. | సూర్యునిపై  విలువ | (   ) | సి) | 9.8 మీ/ సె$^2$ |
| 48. | చంద్రునిపై g  విలువ | (   ) | డి) | $6.4 \times 10^3$ కి.మీ. |
| 49. | భూమిపై g విలువ | (   ) | ఇ) | $6.0 \times 10^{24}$ కి.గ్రా. |
| | | | ఎఫ్) | 27.4 మీ./ సె$^2$ |

## జవాబులు

1) టాలెమీ   2) భూమి   3) కోపర్నికస్   4) సూర్యుడి   5) 27.3 రోజులు   6) $3.85 \times 10^5$ కి.మీ.
7) గురుత్వాకర్షణ బలం   8) $6.67 \times 10^{-11}$ న్యూ. మీ$^2$/ కి.గ్రా$^2$   9) విశ్వంలో ఎక్కడైనా   10) గురుత్వ త్వరణము
11) మీ./సె$^2$   12) $g = GM/r^2$   13) వృత్తాకార   14) కెప్లర్   15) 0.0027 మీ/సె$^2$   16) న్యూ. మీ$^2$/కి.గ్రా$^2$
17) $g_h = g(1-2h/r)$   18) $6\times10^{24}$ కి.గ్రా.   19) $M = 4/3 \quad r^2$   20) $6.4 \times 10^6$ మీ.   21) $g_d = g(1-d/r)$   22) ద్రవ్యరాశి
23) శూన్యము   24) శూన్యము   25) అత్యధికము   26) $3.2 \times 10^6$ న్యూ.   27) అత్యల్పము   28) గురుత్వ మాపకము
29) ద్రవ్యరాశి   30) భారము   31) mg   32) 1/6 వ వంతు   33) ద్రవ్యరాశి   34) న్యూటన్   35) హుక్ సూత్రము
36) 3.92 న్యూటన్‌లు   37) హుక్ సూత్రము   38) హుక్ సూత్రము   39) వృత్తాకార

## జతపరుచుట

40) D   41) C   42) A   43) F   44) E

45) E   46) D   47) F   48) A   49) C

# శుద్ధ గతిక శాస్త్రం

1. స్వేచ్ఛా పతన వస్తువుకు తొలివేగము---
2. స్వేచ్ఛా పతన వస్తువుకు $g$ -------
3. స్వేచ్ఛా పతన వస్తువుకు చలన సమీకరణాలు ---
4. పైకి విసిరిన వస్తువుకు $g$ ---------------
5. పైకి విసిరిన వస్తువు చేరే గరిష్ట ఎత్తు $h =$ ---
6. పైకి విసిరిన వస్తువు చేరే గరిష్ట ఎత్తు (h) దాని ---- కు అనులోమానుపాతంలో వుండును.
7. పైకి విసిరిన వస్తువు దాని గరిష్ట ఎత్తు (h) ను చేరుకోవడానికి పట్టే కాలాన్ని -- అంటారు.
8. ఆరోహణ కాలము $t_1 =$ ---
9. స్వేచ్ఛా పతన వస్తువు భూమిని చేరడానికి పట్టే కాలాన్ని ------ అంటారు.
10. ఆరోహణ, అవరోహణ కాలముల మొత్తాన్ని --- అంటారు.
11. గమన కాలము $T =$ ------
12. గురుత్వాకర్షణ ప్రభావంతో ప్రయాణించే వస్తువుల ఆరోహణకాలము ---------------- కి సమానము.
13. ఆరోహణ కాలము -------- కి అనులోమాను పాతంలో వుండును.
14. ఒక స్థిర బిందువు వద్ద ఒక వస్తువు పైకి పోయేటపుడు, తిరిగి క్రిందికి పడేటపుడు దాని వేగం -----
15. కొంత ఎత్తు (h) నుండి పడు వస్తువు భూమిని తాకినపుడు దాని వేగము $v =$ -----
16. పైకి విసిరిన వస్తువు తొలివేగము $u =$ ----
17. 19.6 మీ. ఎత్తునుండి పడుతున్న ఒక వస్తువు భూమిని తాకినపుడు దాని వేగము ( $g$ = 9.8మీ/సె$^2$) -----
18. 20 మీ/సె తొలివేగముతో ఒక వస్తువుని పైకి విసిరితే అది చేరే గరిష్ట ఎత్తు ( $g$ = 10మీ/సె$^2$) ------
19. ఒక బంతిని పైకి విసిరినపుడు అది చేరిన గరిష్ట ఎత్తు 80మీ. దాని తొలివేగము --------
20. ఒక భవనము పైనుండి కిందికి పడేసిన రాయి భూమిని 1 సెకను కాలంలో చేరిన ఆ భవనము ఎత్తు -----

## జతపరుచుము

| | గ్రూపు : ఎ | | | గ్రూపు : బి |
|---|---|---|---|---|
| 21. | స్వేచ్ఛా పతన వస్తువు తొలివేగం | ( ) | ఎ) | $t_2 = 2h/g$ |
| 22. | ఆరోహణ కాలమునకు సూత్రము | ( ) | బి) | $V = u + at$ |
| 23. | అవరోహణ కాలమునకు సూత్రము | ( ) | సి) | $v^2 = 2gh$ |
| 24. | పైకి విసిరిన వస్తువు చేరిన గరిష్ట ఎత్తు | ( ) | డి) | ఆరోహణ కాలమునకు సమానము |
| 25. | అవరోహణ కాలము | ( ) | ఇ) | $h = u^2/2g$ |
| 26. | గరిష్ట ఎత్తులో వస్తువు వేగము | ( ) | ఎఫ్) | $t_1 = u/g$ |
| 27. | గమన కాల సూత్రము | ( ) | జి) | $u = 0$ |
| | | | హెచ్) | $v = 0$ |
| | | | ఐ) | $T = 2u/g$ |

## జవాబులు

1) 0 2) ధనాత్మకము 3) $v=gt$, $h=1/2gt^2$, $v^2 = 2gh$ 4) ఋణాత్మకము 5) $u^2/2g$ 6) తొలివేగము 7) ఆరోహణకాలము 8) $u/g$ 9) అవరోహణ 10) గమన కాలము 11) $2u/g$ 12) అవరోహణ కాలము 13) తొలివేగము 14) $2gh$ 15) $2gh$ 16) $2gh$ 17) 19.6మీ/సె. 18) 20 మీ. 19) 40 మీ/సె 20) 5మీ.

## జతపరుచుట

21) G 22) F 23) A 24) E 25) D 26) H 27) I

# గతి శాస్త్రము

1. బల ప్రభావంతో వస్తువు చలనాన్ని తెలిపే శాస్త్రాన్ని --- అంటారు.
2. వృత్తాకార చలనం ----- చలనంలో ఒక ప్రత్యేక తరహా గలది.
3. ఒక నిర్దేశ బిందువుచుట్టూ వక్ర మార్గంలో ప్రయాణించే వస్తువు యొక్క ప్రతికణము ---- చలనం కలిగి వుందనవచ్చు.
4. వృత్తాకార మార్గంలో చలించే వస్తువు యొక్క వేగం ప్రతి ఒక బిందువు వద్ద అక్కడి ---- దిశలో వుంటుంది.
5. ఏదేని ఒక భ్రమణం చెందే వస్తువు కాలాంతరంలో చేసే కోణము దాని ----
6. కోణీయ స్థానభ్రంశాన్ని ---- లలో కొలుస్తారు.
7. కోణీయ స్థానభ్రంశం మారే రేటుని --------- అంటారు.
8. కోణీయ వేగం ప్రమాణాలు--------
9. సమవృత్తాకార చలనంలో వున్న వస్తువుని, కేంద్రాన్ని కలిపే సరళరేఖను --- లేదా -------- అంటారు.
10. వృత్తాకార చలనంలో నున్న ఒక వస్తువు యొక్క వ్యాసార్ధ సదిశ చేసే కోణము ------- నకు సమానము.
11. ప్రమాణ వ్యాసార్ధమున్న వృత్తంలో ప్రమాణ వృత్తచాపం వల్ల ఏర్పడే కోణాన్ని --------- అంటారు.
12. వృత్తాకార చలనం చేస్తున్న వస్తువు ఒక సంపూర్ణ భ్రమణం చేయడానికి పట్టే కాలాన్ని ----- అంటారు.
13. సమవృత్తాకార చలనంలో --------- ఒక స్థిరరాశి.
14. రేఖీయ వేగం (v), కోణీయ వేగం (ω) ల మధ్య సంబంధం------------------
15. వృత్తాకార చలనంలో నున్న కణం కోణీయ ద్రవ్యవేగం -------
16. చలనంలోనున్న కణంపై ప్రతిబిందువు వద్ద లంబదిశలో ప్రయోగింపబడిన బలాన్ని ------- అంటారు.
17. సమవృత్తాకార చలనంలో నున్న కణం వేగదిశ అవిచ్ఛిన్నంగా మారుతుండటం వలన వృత్తకేంద్రం వైపుకు ఏర్పడే త్వరణాన్ని- ------ అంటారు.
18. అభికేంద్ర త్వరణం ---------
19. రేఖీయ మార్గంలో చలించే కణాన్ని వృత్తాకార మార్గంలో చలించేలా చేసే బలాన్ని ----------- అంటారు.
20. అభికేంద్రబలం -------- వైపు పనిచేస్తుంది.
21. వస్తువు సమవృత్తాకార చలనంలో వుండాలంటే ------ తప్పకుండా వుండాలి.
22. అభికేంద్రబలం ---------------
23. పరమాణువులో కేంద్రకం చుట్టు తిరిగే ఎలక్ట్రానులపై వాటిమధ్య వుండే --------- అభికేంద్ర బలంగా పనిచేస్తుంది.
24. న్యూటన్ గమన నియమాలు ----- చట్రంలో పాటించబడవు.
25. న్యూటన్ గమన నియమాలు -------- చట్రంలో పాటించబడుతాయి.
26. --------- బలం మిథ్యాబలం.
27. కేంద్రకం నుండి దూరంగా నెట్టివేయడానికి కావలిసిన బలం ------------- బలం.
28. పలాయన వేగం --------
29. సమవృత్తాకార చలనంలో నున్న ఒక వస్తువుపై కేంద్రానికి అపముఖంగా పనిచేస్తూ భ్రమణంలోనున్న చట్రంలో మాత్రమే గమనించడానికి వీలైన బలాన్న --------------- అంటారు.
30. ఎక్కువ ద్రవ్యరాశి గల వస్తువులు కేంద్రానికి ఎక్కువ వ్యాసార్ధంతో తిరుగుతాయి అనేది------ నియమం.
31. ఇచ్చిన మిశ్రమం నుండి ఎక్కువ భారం వున్న పదార్ధాలను, తక్కువ భారం వున్న పదార్ధాలను వేరు చేయడానికి ఉపయోగించు యంత్రం-----
32. క్షితిజ సమాంతరానికి, రహదారి లోతట్టునుండి వెలుపలి అంచును కలుపుతున్న సరళరేఖ చేసే కోణాన్ని ------- అంటారు.
33. గట్టుకోణం --------
34. గుండ్రంగా తిరుగుతున్న రాయికి కట్టిన తీగను తెంపేస్తే, ఆ రాయి ------- దిశలో ప్రయాణిస్తుంది.
35. సమవృత్తాకార చలనంలో వ్యాసార్ధాన్ని రెండింతలు చేస్తే అవసరమయ్యే అభికేంద్ర బలం ---------------------
36. 1200 కి.గ్రా కారు 6మీ/సె వేగంతో 180 మీ. వృత్త వ్యాసార్ధం గల రోడ్డులో మరలుతుంది. ఆ కారుపై పనిచేసే అభికేంద్ర బలం విలువ-
37. గట్టు కట్టని వక్రంగా వుండే రోడ్డుపై ఒక కారు ప్రయాణిస్తుంది. దానికి కావలిసిన అభికేంద్ర బలం ----- నుండి లభిస్తుంది.
38. --- నుపయోగించి మొలాసెస్ నుండి చక్కెర స్ఫటికాలను వేరుచేస్తారు.
39. ఒక అధిక ద్రవ్యరాశి గల వస్తువు చుట్టు పరిభ్రమిస్తున్న మరో వస్తువుని ------- అంటారు.

40. లఘులోలకం యొక్క ఆవర్తన కాలము దాని ----- కిఅనులోమానుపాతంలో వుండును.

41. సమాన కాల వ్యవధులలో ఒకే పథాన్ని పున:శ్చరించే ఏ చలనాన్ని అయినా --- అంటారు.

42. ఆవర్తనచలనాన్ని ------ చలనం అనికూడా అంటారు.

43. ఆవర్తన చలనంలోని వస్తువు ఒకే పథంలో ముందుకి, వెనుకకి కదలుతుంటే దాని చలనాన్ని ---- లేదా -------- అంటారు.

44. డోలాయమాన చలనంలో నున్న వస్తువు ------- వద్ద నిశ్చల స్థితిలో నుంటుంది.

45. సరళ హరాత్మక చలనంలో వస్తువు యొక్క త్వరణం ------- కు అనులోమానుపాతంలో నుంటుంది.

46. లఘులోలకం యొక్క ఆవర్తన కాలం ---------, ---------- పై ఆధారపడదు.

47. సరళ హరాత్మక చలనంలో వస్తువు యొక్క త్వరణం ఎల్లపుడు -------- వైపు వుండును.

48. 6మీ. వ్యాసార్ధంతో 12మీ/సె స్థిరవేగంతో వృత్తాకార చలనం చేస్తున్న వస్తువుయొక్క కోణీయవేగం -----

49. నిమిషానికి 1800 భ్రమణాలు చేసే ఒక చక్రం యొక్క సరాసరి కోణీయవేగం రేడియన్లలో ---

50. 100 సెం.మీ. పొడవున్న సామాన్య లోలకం యొక్క ఆవర్తనా కాలం ($g$ = 9.8 మీ/సె$^2$) $T =$ -----

51. 1.2 సె ఆవర్తనా కాలం వున్న లఘులోలకం పొడవు ( $g$ = 9.8మీ/సె$^2$) -----

52. లఘులోలకం నుపయోగించి గురుత్వ త్వరణం కనుగొనుటకు సూత్రం ------

**జతపరుచుము**

| గ్రూపు : ఎ | | | గ్రూపు : బి | |
|---|---|---|---|---|
| 53. | కోణీయ స్థానభ్రంశం | ( ) | ఎ) | అపకేంద్ర బలం |
| 54. | కోణీయ వేగం | ( ) | బి) | రేడియన్ |
| 55. | మిధ్యాబలం | ( ) | సి) | రేడియన్ / సెకను |
| 56. | గట్టుకోణం | ( ) | డి) | అభికేంద్ర బలం |
| 57. | కేంద్రంవైపు పనిచేసే బలం | ( ) | ఇ) | రోడ్లకి గట్టు కట్టడం |

| | | | | |
|---|---|---|---|---|
| 58. | కోణీయ ద్రవ్యవేగం | ( ) | ఎ) | $a = v^2/r$ |
| 59. | అభికేంద్రత్వరణం | ( ) | బి) | $2\pi/\omega$ |
| 60. | అభికేంద్ర బలం | ( ) | సి) | $v = r\omega$ |
| 61. | కోణీయవేగం, రేఖీయవేగం ల మద్య సంబంధం | ( ) | డి) | $L = mvr$ |
| 62. | ఆవర్తన కాలం | ( ) | ఇ) | జడత్వ నిర్దేశ చట్రం |
| | | | ఎఫ్) | $f = mv^2 / r$ |

**జవాబులు**

1) గతిశాస్త్రము 2) భ్రమణ 3) భ్రమణ 4) స్పర్శరేఖ 5) కోణీయ స్థానభ్రంశం 6) రేడియన్
7) కోణీయవేగం 8) రేడియన్ / సెకను 9) వ్యాసార్ధ సదిశ , సదిశా త్రిజ్యా 10) కోణీయ స్థానభ్రంశం
11) రేడియన్ 12) ఆవర్తన కాలం 13) కోణీయ వేగం 14) $v = r\omega$, or $\omega = v/r$ 15) $L = m\omega r^2$ 16) అభిలంబ బలం
17) అభికేంద్ర త్వరణం 18) $a = v^2/r$ 19) అభికేంద్రబలం 20) అభికేంద్ర బలం 21) వృత్త కేంద్రం 22) $f = mv^2/r$
23) స్థిరవిద్యుత్ బలం 24) అజడత్వ నిర్దేశ 25) జడత్వ నిర్దేశ 26) అపకేంద్ర 27) అపకేంద్ర బలం 28) 11 కి.మీ/సెకను
29) అపకేంద్రబలం 30) అపకేంద్ర యంత్రం పనిచేయు సూత్రం 31) సెంట్రిఫ్యూజ్ 32) గట్టుకోణం 33) $Tan\ \theta = v^2/rg$
34) స్పర్శరేఖ 35) మొదటి దానిలో సగం 36) 240 న్యూటన్‌లు 37) కారుటైర్లకు, రోడ్డుకు మధ్యవున్న ఘర్షణ 38) సెంట్రిఫ్యూజ్
39) ఉపగ్రహం 40) పొడవు యొక్క వర్గమూలము 41) ఆవర్తన చలనం 42) హరాత్మక చలనం 43) డోలాయమాన చలనం లేదా హరాత్మక చలనం 44) సమతాస్థితి ( విరామస్థితి) 45) స్థానభ్రంశం 46) కంపన పరిమితి, ద్రవ్యరాశి 47) మధ్యమ స్థానం
48) 2రే/సెకను 49) 188.57 రే/సె. 50) 2 సె॥ 51) 35.7 సెం.మీ. 52) $g = 4\pi^2(l/t^2)$

**జతపరచుట**

53) B 54) C 55) A 56) E 57) D
58) D 59) A 60) F 61) C 62) B

## ధ్వని

1. ప్రతి వ్యవస్థకు ఉండే స్వంత పౌనఃపున్యాన్ని ------ అంటారు.
2. ఒక వస్తువుని కంపింపజేసి వదిలినపుడు అదిచేసే కంపనాలను --- అంటారు.
3. కాలంతో తగ్గిపోయే కంపన పరిమితులున్న ఆవర్తన చలనాన్ని ----- అంటారు.
4. బాహ్య ఆవర్తనా బల కంపనాల ప్రభావంతో కంపిస్తే దానిని -------- కంపనాలు అంటారు.
5. ఒకే సహజ పౌనఃపున్యాలున్న రెండు వస్తువులు ఒకదాని ప్రభావంతో మరొకటి అత్యధిక డోలనా పరిమితితో కంపనాలు చేసే దృగ్విషయాన్ని -------- అంటారు.
6. అనునాదంలో నున్న రెండు వస్తువుల ------- సమానము.
7. ఒక యానకంలో జనకంనుండి దూరంగా ప్రయాణించే తరంగాలను ---- తరంగాలు అంటారు.
8. తరంగంలో ఒకే ప్రావస్థలో ఉన్న రెండు అనుక్రమ కణాల మధ్యదూరం ----- అవుతుంది.
9. అనుదైర్ఘ్య తరంగంలో --------------- శ్రేణులు ఏర్పడుతాయి.
10. తిర్యక్ తరంగాలలో ------------------ ఏర్పడుతాయి.
11. అవరోధాలనుండి పరావర్తనం చెందిన తరంగాల ప్రావస్థలో ------ లేదా -------- మార్పు ఉంటుంది.
12. ఒక తరంగం చేరవేసే శక్తి ఆ తరంగం లోని కణాల -------- మొత్తానికి సమానం.
13. సమాన పౌనఃపున్యాలు మరియు కంపన పరిమితులున్న తరంగాలు ఒకే పథంలో వ్యతిరేక దిశలలో ప్రయాణించడం వలన -------- తరంగాలు ఏర్పడుతాయి.
14. స్థిర తరంగంలో అత్యధిక స్థానభ్రంశమున్న బిందువులను ------- బిందువులు అంటారు.
15. స్థిరతరంగంలో అత్యల్ప స్థానభ్రంశమున్న బిందువులను ---- బిందువులు అంటారు.
16. ఒక అస్పందన మరియు దాని ప్రక్కనేయున్న ప్రస్పందన బిందువుల మధ్యదూరం ------
17. రెండు వరుస అస్పందన లేదా ప్రస్పందన బిందువుల మధ్య దూరం ------------
18. గాలిలో ధ్వని వేగము ---------
19. $v = \gamma p/\rho$లో $\gamma$ వాయువుల -------------
20. $\eta$ పౌనఃపున్యము, $\lambda$ తరంగదైర్ఘ్యము వున్నపుడు ద్వని వేగము ----------
21. అనునాద గాలి స్థంభాల ప్రయోగం ద్వారా గాలిలో ధ్వనివేగము కనుగొనుటకు సూత్రం ---------
22. స్థిరతరంగంలో ఒక అస్పందన, దాని ప్రక్కనేయున్న ప్రస్పందన బిందువుల మధ్యదేరం 10 సెం.మీ అయిన తరంగదైర్ఘ్యం-
23. స్థిర తరంగంలో రెండు ప్రస్పందన బిందువుల మధ్య దూరం 12 సెం.మీ. అయిన తరంగదైర్ఘ్యం ------
24. అనునాదం చెందే గాలిస్థంభాల ప్రయోగంలో ఒకటవ అనునాద గాలిస్థంభ పొడవు 10 సెం.మీ. ఉన్నపుడు రెండవ అనునాదం ఏర్పడినపుడు గాలిస్థంభం పొడవు -----
25. అనునాద గాలిస్థంభాలలో ------ తరంగాలు ఏర్పడుతాయి.
26. అనునాద గాలిస్థంభంలో నీటి ఉపరితలంపై ఎప్పుడూ ---- స్థానం ఏర్పడుతుంది.
27. అనునాద గాలిస్థంభంలో గొట్టం చివర ఎల్లప్పుడూ --------- స్థానం ఏర్పడుతుంది.
28. తరంగచలన దిశకు లంబంగా కంపించే తరంగాలు ------------ తరంగాలు.
29. ఒక యానకంలో ధ్వని ప్రసారణ ఉండాలంటే దానికి -------- మరియు ------ ఉండాలి.
30. మొదటి అనునాదం ఏర్పడినపుడు గాలిస్థంభం పొడవు $l_1 =$ ---------
31. రెండవ అనునాదం ఏర్పడినపుడు గాలిస్థంభం పొడవు $l_2 =$ ----------

### జతపరుచుము

| | | | |
|---|---|---|---|
| 1. బలాత్కృత కంపనాలు | (  ) | ఎ) | తరంగ చలన దిశకు లంబంగా అణువులు చలిస్తాయి |
| 2.ధ్వని వేగం | (  ) | బి) | $l_1 = \lambda/4$ |
| 3.అనుదైర్ఘ్య తరంగాలు | (  ) | సి) | $v = \eta\lambda$ |
| 4. తిర్యక్ తరంగాలు | (  ) | డి) | తరంగచలన దిశలోనే అణువులు కంపిస్తాయి |
| 5. ఒకటవ అనునాద గాలిస్థంభం పొడవు | (  ) | ఇ) | బాహ్యబల ప్రభావంతో కంపించేవి |
| | | ఎఫ్) | $l_2 = 3\lambda/4$ |

జవాబులు 8వ పేజీలో

# కాంతి

1. కాంతి కణ సిద్ధాంతమును ప్రతిపాదించినది ------------------
2. కాంతి తరంగ సిద్ధాంతమును ప్రతిపాదించినది ----------------------
3. కాంతి యొక్క విద్యుదయస్కాంత సిద్ధాంతమును ప్రతిపాదించినది ------------------------------
4. క్వాంటం వికిరణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది--------------------------------
5. న్యూటన్ కణ సిద్ధాంతము ప్రకారం కాంతి రంగులు ----------------------- వల్ల ఏర్పడుతాయి.
6. న్యూటన్ కణ సిద్ధాంతము ప్రకారం కాంతి వేగం -------------------- యానకంలో ఎక్కువ
7. న్యూటన్ కణ సిద్ధాంతము వివరించలేని దృగ్విషయాలు -----,-----,-----.
8. కాంతి తరంగాలను పరావర్తన తలాలు -------------
9. కాంతి తరంగాలను వక్రీభవన తలాలు -----------------
10. హైగెన్ ఊహించిన విశ్వ వ్యాప్త యానకం ---------------------
11. హైగెన్ సిద్ధాంతము ప్రకారం కాంతి --------------- రూపంలో ప్రసరిస్తుంది.
12. యానకంలో ఒకే ప్రావస్థలో కంపనం చేస్తూ కాంతిజనకం నుండి ఒకే దూరంలో నున్న కణాల సముదాయం వల్ల ఏర్పడే ఒక ఊహాత్మక త్రిమితీయ తలాన్ని ------------------------ అంటారు.
13. హైగెన్ ప్రకారం కాంతికి రంగులు --------------------- వల్ల ఏర్పడుతాయి.
14. హైగెన్ సిద్ధాంతం ప్రకారం కాంతి వేగం -------------- యానకంలో ఎక్కువ.
15. నీటి తరంగాల పరావర్తనం, వక్రీభవనాలన ------------------------ నుపయోగించి పరిశీలించవచ్చు.
16. రిపుల్ టాంకులో వెలుతురు పట్టీలు ------------------ లను, చీకటి పట్టీలు ------------ లను సూచించును.
17. నీటి లోతు ఎక్కువైతే నీటి తరంగవేగం ----------------------
18. రెండు లేదా అంతకన్నా ఎక్కువ తరంగాలు తాము ప్రయాణిస్తున్న యానకంలోని ఒక బిందువు వద్ద ఒకే కాలంలో అధ్యారోపణ చెందితే ------------------- అంటారు.
19. రెండు శృంగాలు లేదా దెండు ద్రోణులు ఒక దానిపై ఒకటి అధ్యారోపణమవడంవల్ల ఏర్పడిన అధ్యారోపణను ----------- అధ్యారోపణం అంటారు.
20. సహాయక అధ్యారోపణకు తరంగాల దశాంతరం -------------- వుంటుంది.
21. ఒక శృంగం ఒక ద్రోణిపై గాని, లేదా ద్రోణి శృంగం పైగాని పడినపుడు ఏర్పడిన అధ్యారోపణను ------ అంటారు.
22. వినాశక అధ్యారోపణంలో తరంగాల దశాంతరం ----------------- వుంటుంది.
23. తరంగాగ్రాలు ఏదైనా చిన్న అవరోధాలను తాకి, వాటి అంచుల వెంబడి వంగి ప్రయాణించడాన్ని ----------- అంటారు.
24. కొన్ని ప్రత్యేక ప్రమాణాలు, పద్ధతుల ద్వారా రెండు కాంతి జనకాల సాపేక్ష తీవ్రతని కొలవగలిగే శాస్త్రమే -----
25. ప్రమాణ కాలంలో ఒక కాంతి జనకంనుండి ప్రయాణించే వికిరణ శక్తిని ---------------------- అంటారు.
26. కాంతి అభివాహానికి ప్రమాణాలు -----------------
27. ఘనకోణం ప్రమాణాలు ------------------
28. ఘనకోణం $d\Omega =$ --------------------
29. సంపూర్ణ గోళానికి ఘనకోణం విలువ -------------------------
30. కాంతి తీవ్రతకు ప్రమాణాలు ----------------------
31 ఒక బిందు జనకం నుండి ప్రమాణ ఘనకోణంలో ఉద్గారమయ్యే కాంతి అభివాహాన్ని ------------- అంటారు.
32. ఒక కాండెలా ప్రమాణమున్న కాంతి జనకం, ఒక ఘనకోణంలో ఒక సెకను కాలంలో ఉద్గారించే కాంతి శక్తిని ----- అంటారు.
33. లేజర్‌కు సంబంధించిన శాస్త్రీయ జ్ఞానాన్ని ప్రతిపాదించినది ------------------------
34. సాధారణ కాంతిలో అసంబద్ధ త వలన ------------ ఏర్పడుతుంది.
35. లేసర్ కాంతిలో సంబద్ధత వలన ----------------- ఏర్పడుతుంది.

Ω

36. గరిష్ట కాంతి తీవ్రతకు రెండువైపులా విస్తరించియున్న తరంగ దైర్ఘ్యాల గరిష్ట తీవ్రతను ----------- అంటారు.

37. సోడియం దీపం యొక్క తరంగ దైర్ఘ్యం విలువ ------------------------

38. సాధారణ లేసర్ పట్టిక వెడల్పు -------------- క్రమంలో వుంటాయి.

39. నాణ్యమైన లేసర్ పట్టిక వెడల్పు --------------------

40. పరమాణువులో ఉత్తేజ స్థాయిలో నున్న ఎలక్ట్రానులు వాటంతట అవే శక్తిని విడుదల చేస్తూ భూస్థాయిని చేరుకోవడాన్ని --- అంటారు.

41. ఉత్తేజిత స్థాయిలో ఎలక్ట్రానుల జీవిత కాలం ------------- సెకనులు.

42. మిత స్థిరస్థాయిలో ఎలక్ట్రానుల జీవిత కాలం --------------- సెకనులు.

43. క్రియాశీల యానకంలో మిత స్థిర స్థాయిలోని ఎలక్ట్రానుల సంఖ్య $(N_2)$ భూ స్థాయిలోని ఎలక్ట్రానుల సంఖ్య $(N_1)$ కన్న ఎక్కువగా వుండే స్థితిని $(N_2 > N_1)$ ---------------- అంటారు.

44. జనాభా విలోమాన్ని సాధించే ప్రక్రియను --------------- అంటారు.

45. రూబి లేసర్ ------------ లేజర్ కి ఉదాహరణ

46. రూబి లేసర్ లో క్రియాశీల వ్యవస్థ ---------------

47. రూబి లేసర్ తరంగ దైర్ఘ్యం ---------------------

48. వాయు స్థితి లేసర్ కి ఉదాహరణ -----------------------

49. He - Ne లేసర్ లో క్రియాశీల వ్యవస్థ ---------------------

50. He - Ne లేసర్ లో -------------------------- ద్వారా పంపింగ్ సాధిస్తారు.

51. He - Ne లేసర్ తరంగదైర్ఘ్యం ----------------------------

52. లేసర్‌లను --------------- అనే ప్రత్యేక త్రిమితీయ ఫొటోగ్రఫీ లో ఉపయోగిస్తారు.

53. లేసర్‌లకున్న అధిక తీవ్రత, దిశనీయత వలన ------------ అభివృద్ధి చెందింది.

54. LASER విస్తరించగా -------------

55. రూబిలేసర్ లో పంపింగ్ ను ------------------ ద్వారా సాధిస్తారు.

**<u>జతపరుచుము</u>**

| | గ్రూపు : ఎ | | | గ్రూపు : బి |
|---|---|---|---|---|
| 1. | కాంతి కణాలు | ( ) | ఎ) | మాక్స్‌వెల్ |
| 2. | తరంగాలు | ( ) | బి) | న్యూటన్ కాంతి సిద్ధాంతము |
| 3. | విద్యుదయస్కాంత సిద్ధాంతము | ( ) | సి) | దూరంగా వున్న జనకం |
| 4. | రిపుల్ టాంక్ | ( ) | డి) | తరంగాల ప్రదర్శన |
| 5. | సహాయక అధ్యారోపణం | ( ) | ఇ) | హైగెన్స్ కాంతి సిద్ధాంతం |
| 6. | వినాశక అధ్యారోపణం | ( ) | ఎఫ్) | $(2n+1)\pi$ |
| | | ( ) | జి) | $2n\pi$ |

| | | | | |
|---|---|---|---|---|
| 7. | కాంతి అభివాహం | ( ) | ఎ) | కాండిల్ |
| 8. | ఘనకోణం | ( ) | బి) | ల్యూమెన్ |
| 9. | కాంతి తీవ్రత | ( ) | సి) | స్టెరేడియన్ |
| 10. | కాండిల్ సామర్థ్యము | ( ) | డి) | 4 స్టెరేడియన్ |
| 11. | సంపూర్ణ గోళం ఘనకోణం | ( ) | ఇ) | కాండెలా లేదా Lm/Sr |

| | | | | |
|---|---|---|---|---|
| 12. | వాయుస్థితి లేసర్ | ( ) | ఎ) | సోడియం దీపం |
| 13. | ఘనస్థితి లేసర్ | ( ) | బి) | $N_2 > N_1$ |
| 14. | ఏకవర్ణ కాంతి | ( ) | సి) | త్రిమితీయ ఫొటోగ్రఫీ |
| 15. | హోలోగ్రఫీ | ( ) | డి) | రూబి లేసర్ |
| 16. | జనాభా విలోమము | ( ) | ఇ) | He - Ne లేసర్ |

## జవాబులు

1) న్యూటన్ 2) హైగెన్ 3) మాక్స్‌వెల్ 4) మాక్స్ ప్లాంక్ 5) కణాల పరిమాణంలో తేడా 6) సాంద్రతర
7) వివర్తనం, వ్యతికరణం, ధృవణం 8) వికర్షిస్తాయి 9) ఆకర్షిస్తాయి 10) ఈథర్ 11) తరంగాల 12) తరంగాగ్రం
13) తరంగ దైర్ఘ్యాల బేధం 14) విరళ 15) రిపిల్ టాంకు 16) శృంగాలు, ద్రోణులు 17) ఎక్కువ 18) వ్యతికరణం
19) సహాయక అధ్యారోపణం 20) $2n\pi$ 21) వినాశక అధ్యారోపణం 22) $(2n+1)\pi$ 23) వివర్తనం
24) దృగ్గోచర కాంతి మితి 25) కాంతి అభివాహం 26) ఎర్గ్/సెకను లేదా ల్యూమెన్ 27) స్టెరెడియన్
28) $A/r^2$ 29) $4\pi$స్టెరెడియన్‌లు 30) కాండెలా 31) కాంతి తీవ్రత 32) ల్యూమెన్ 33) చార్లెస్. హెచ్. టౌన్స్
34) దృక్ రొద 35) దృక్ సంగీతం 36) పట్టిక వెడల్పు 37) 5893 $A^0$ 38) 10 $A^0$ 39) $10^{-8}$ $A^0$
40) స్వచ్ఛంద ఉద్గారం 41) $10^{-8}$ సెకనులు 42) $3 \times 10^{-8}$ సెకనులు 43) జనాభా విలోమము 44) పంపింగ్
45) ఘనస్థితి 46) రూబి స్ఫటికాలు ($Al_2O_3Cr^{3+}$) 47) 6943 $A^0$ 48) He - Ne 49) Ne
50) రేడియో పౌనఃపున్యమున్న జనకం 51) 6328 $A^0$ 52) హొలోగ్రఫీ 53) మైక్రో రామన్ వర్ణ పట శాస్త్రం
54) Light Amplification by Stimulated Emission of Radiation (ఉత్తేజిక కాంతి ఉద్గారము వలన కాంతి వర్ధకము )
55) ( Xe - discharge tube ) జీనాన్ ఉత్సర్గ నాళము

## జత పరచుట

1) B 2) E 3) A 4) D 5) G 6) F

7) B 8) C 9) E 10) A 11) D

12) E 13) D 14) A 15) C 16) B

## అయస్కాంతత్వము

1. అయస్కాంత పదార్థమునకు ఉదాహరణ -------------------
2. వెబర్ సిద్ధాంతమును అభివృద్ధి చేసిన శాస్త్రవేత్త -----------------
3. ప్రవేశ్య శీలత ప్రమాణాలు -----------------------
4. అయస్కాంత ససెప్టిబిలిటీ ------------------------------
5. అయస్కాంత అభివాహ సాంద్రతకు ప్రమాణాలు -------------------
6. డయా అయస్కాంత పదార్థము కానిది -----------------------
7. ధృవసత్వానికి S.I పద్ధతిలో ప్రమాణాలు -----------------
8. డయా అయస్కాంత పదార్థానికి సాపేక్ష ప్రవేశ్య శీలత ----------------------------
9. గాలి లేదా శూన్య ప్రదేశానికి ప్రవేశ్య శీలత ----------------------
10. అక్షీయ రేఖపై ఒక బిందువు వద్ద అయస్కాంత క్షేత్ర తీవ్రత ------------------------
11. అయస్కాంత ఉత్తర ధృవము భౌగోళిక ఉత్తర దిశలో ఉన్నపుడు తటస్థ బిందువుల స్థానము ------------
12. ప్రమాణాలు లేని అయస్కాంత ధర్మము ------------------
13. రెండు ధృవాల మధ్య దూరం ఉన్నపుడు బలం దూరాన్ని రెట్టింపు చేసిన బలము ----------
14. శాశ్వత అయస్కాంత తయారీలో ఉపయోగించు పదార్థము ---------------
15. ల మధ్య సంబంధము -------------------------
16. కాగితము, చెక్క, ఇత్తడి, మొదలైనవి ----------------------- పదార్థాలు.
17. ఒక అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే మరొక అయస్కాంత ధృవం యొక్క స్వభావాన్ని దాని --- అంటారు.
18. అయస్కాంత క్షేత్ర ప్రేరణకు S.I ప్రమాణాలు ----------------
19. అయస్కాంతీకరణ తీవ్రతకు ప్రమాణాలు -----------------
20. ఒక వెబర్ = ----------- ఆంపియర్ మీటర్.
21. శూన్యం యొక్క అయస్కాంత ప్రవేశ్య శీలత విలువ =----------------
22. ఒక డయా అయస్కాంత పదార్థపు అయస్కాంత ససెప్టిబిలిటీ ---------- మరియు ----------
23. $\mu_0$ విలువ గాలిలో లేదా శూన్యంలో ఎక్కడైనా --------- గా వుంటుంది.
24. B, H ల మధ్య సంబంధము ---------------
25. 1 టెస్లా = ------------------- గాస్‌లు.
26. ప్రమాణ ఉత్తర ధృవంపై ఒక బిందువు వద్ద పనిచేసే బలాన్ని ఆ బిందువు వద్ద --------- అంటారు.
27. ఒక అయస్కాంత ధృవము అంతే పరిమాణము గల 1మీ. దూరంలో వున్న సజాతి ధృవాన్ని $10^{-7}$ న్యూటన్‌ల బలంతో వికర్షిస్తే ఆ ధృవమును ----------------- అంటారు.

## జతపరుచుము

| | | | | |
|---|---|---|---|---|
| 1. | డయా అయస్కాంత పదార్థము | (  ) | ఎ) | అల్యూమినియం |
| 2. | పారా అయస్కాంత పదార్థము | (  ) | బి) | డిస్ప్రోషియం |
| 3. | ఫెర్రో అయస్కాంత పదార్థము | (  ) | సి) | సూదంటురాయి |
| 4. | అనయస్కాంత పదార్థము | (  ) | డి) | గాలి |
| 5) | స్వాభావిక అయస్కాంతము | (  ) | ఇ) | చెక్క |

## జత పరుచుము

| | | | | |
|---|---|---|---|---|
| 1. | $\mu$ | (   ) | A) | mB |
| 2. | B | (   ) | B) | I/H |
| 3. | M | (   ) | C) | $\mu_0 \mu_r$ |
| 4. | $\chi$ | (   ) | D) | $\mu_0$ H |
| 5. | F | (   ) | E) | m x 2l |

## జవాబులు

1) నికెల్ 2) ఈవింగ్ 3) హెన్రీ/మీటర్ 4) $B = \varphi/A$ 5) $\chi = I/H$ 6) ఇనుము
7) ఆంపియర్ మీటర్ 8) 1 లేదా అంతకన్నా తక్కువ 9) 1 10) $B = \mu_0/4\pi \times 2M/d^3$
11) మధ్య లంబరేఖపై 12) ససెప్టిబిలిటీ 13) F/4 14) ఉక్కు 15) $\mu = \mu_0 \mu_r$
16) అనయస్కాంత 17) ధృవసత్వం 18) న్యూటన్/ఆంపియర్ మీటర్ 19) ఆంపియర్ / మీటర్
20) $\mu_0$ 21) $4\pi \times 10^{-7}$ హెన్రీ / మీటర్ 22) చాలాతక్కువ, ఋణాత్మకం 23) 1
24) $B = \mu_0 H$ 25) $10^4$ 26) అయస్కాంత క్షేత్ర తీవ్రత (H)
27) ప్రమాణ అయస్కాంత ధృవము

## జతపరుచుట

1) D 2) A 3) B 4) E 5) C
6) C 7) D 8) E 9) B 10) A

# ప్రవాహ విద్యుత్తు

1. నిశ్చల స్థితిలోనున్న విద్యుదావేశాల గురించి తెలుపు శాస్త్రాన్ని ---------------------------------- అంటారు.
2. ప్రమాణ కాలంలో ఏదేని వాహక మధ్యచ్ఛేదం గుండా ప్రవహించే ఆవేశాన్ని ------------- అంటారు.
3. విద్యుత్తు ప్రవాహానికి ప్రమాణాలు -------------------------
4. విద్యుత్తు ప్రవాహాన్ని -------------------- తో కొలుస్తారు.
5. కరంటు కు సూత్రము i = ------------------------------
6. విద్యుత్తు పొటెన్షియల్‌కు ప్రమాణము -------------------------------
7. విద్యుత్తు పొటెన్షియల్ సూత్రము ----------------------------
8. విద్యుత్ జనకం యొక్క పొటెన్షియల్ భేదాన్ని --------------------- అంటారు.
9. సాంప్రదాయక విద్యుత్తు ప్రవాహము --------------------- ప్రవాహము.
10. విద్యుచ్ఛాలక బలము (e.m.f) ప్రమాణాలు --------------------------------------
11. బ్యాటరీ గుర్తు ----------------------------
12. ఒక బ్యాటరీ ఋణ ధృవాన్ని మరో బ్యాటరీ ధన ధృవంతో సంధించడం వల్ల ఏర్పడే అమరికను ------ అంటారు.
13. --------- సంధానము చేసినపుడు వలయంలో ఎక్కువ విద్యుత్ పొటెన్షియల్ భేధం కలుగుతుంది.
14. శ్రేణి సంధానంలో మొత్తం పొటెన్షియల్ భేధం ----------------- ల మొత్తానికి సమానము.
15. --------- ను విద్యుత్తు వలయాన్ని జతచేయడానికి, లేదా విడదీయడానికి ఉపయోగిస్తారు.
16. బ్యాటరీల సమాంతర సంధానంలో వాటి ఫలిత పొటెన్షియల్ భేధం, సంధానము చేయబడిన బ్యాటరీలలోని ------- వున్న బ్యాటరీ పొటెన్షియల్ భేధానికి సమానము.
17. 1v, 2v, 1.5v ల e.m.f లు గల బ్యాటరీలను శ్రేణి సంధానము చేస్తే ఫలిత e.m.f -------------------
18. 1V, 2V,1.5V ల e.m.f లు గల బ్యాటరీలను సమాంతర సంధానము చేస్తే ఫలిత e.m.f -----------------
19. ఒక వాహకంలో 5 ని॥ లలో 90 కూలూంబుల ఆవేశం ప్రవహిస్తే ఆ వాహకంలోని విద్యుత్తు ప్రవాహము ---- ఆంపియర్లు.
20. విద్యుత్తు పొటెన్షియల్ ను -------------------------- తో కొలుస్తారు.
21. ఒక పదార్థము విద్యుత్తు ప్రవాహాన్ని వ్యతిరేకించే లక్షణాన్ని ----------------- అంటారు.
22. వలయంలో నిరోధాన్ని కలిగించే ఏ వాహకాన్ని అయినా --------------------------- అంటారు.
23. వాహకానికి గల నిరోధక లక్షణాన్ని ----------------------- అంటారు.
24. వాహకత్వం నిరోధానికి ---------------- వుంటుంది.
25. నిరోధానికి ప్రమాణము --------------------
26. నిరోధానికి గుర్తు --------------------------
27. ఓమ్ నియమం ప్రకారం వాహకంలోని విద్యుత్తు ప్రవాహము ఆ వాహకం రెండు చివరల మధ్యనున్న పొటెన్షియల్ భేధానికి --------------------------------------------------- లో వుంటుంది.
28. వోల్ట్ / ఆంపియర్ = ------------------------------
29. వాహకం ఉష్ణోగ్రత స్థిరంగా వున్నపుడు దానికి కలుగజేసిన పొటెన్షియల్ భేధం ఎంతైనా వాహక నిరోధం మాత్రం --------------గా వుంటుంది.
30. ఓమ్ నియమాన్ని పాటించే వాహకాలను ---------------------------- అంటారు.
31. ఓమీయ వాహకాలకు ఉదాహరణ ---------------------
32. ఓమీయ వాహకాలకు కరంటు మరియు పొటెన్షియల్ భేధముల మధ్య గీచిన గ్రాఫు ఆకారము ----------------
33. ఓమీయ వాహకాలను -------------------------------- అనికూడా అంటారు.
34. ఓమ్ నియమాన్ని పాటించని వాహకాలను ------------------------ అంటారు.

35. అఓమీయ వాహకాలకు కరంటు మరియు పొటెన్షియల్ భేధముల మధ్య గీచిన గ్రాపు ఆకారము ----------------------

36. అఓమీయ వాహకాలకుదాహరణ --------------------------

37. ఒక వలయంలో విద్యుత్తు ప్రవాహాన్ని నియంత్రించేందుకు ------------------ నుపయోగిస్తారు.

38. రియోస్టాటుకు గుర్తు --------------------------

39. వాహక నిరోధం దాని పొడవుకు -------------------- వుంటుంది.

40. వాహక నిరోధం దాని మధ్యఛ్ఛేద వైశాల్యానికి ------------------------ వుంటుంది.

41. ప్రమాణ పొడవు, ప్రమాణ మధ్యఛ్ఛేద వైశాల్యం వున్న వాహకపు నిరోధాన్ని ----------- అంటారు.

42. విశిష్ట నిరోధం ప్రమాణాలు ------------------------------

43. నిరోధం యొక్క విలోమాన్ని ----------------------- అంటారు.

44. వాహకత్వం ప్రమాణాలు --------------------------

45. ఒక వలయంలో చివరినుండి చివరికి కలిపిన నిరోధాలగుండా ఒకే విద్యుత్తు ప్రవాహం ఒకే మార్గంలో ప్రవహిస్తుంటే అవి ---------------------------------- సంధానంలో ఉన్నాయంటారు.

46. శ్రేణి సంధానంలో నిరోధాల మధ్య పొటెన్షియల్ భేధం = ---------------------

47. శ్రేణి లో కలిపిన నిరోధాలలో ఒకే -------------------------------------- వుంటుంది.

48. నిరోధాలు శ్రేణి లో కలుపబడియున్నపుడు ఫలిత నిరోధము ----------------------- కు సమానము.

49. ఒక వలయంలోని నిరోధాలు ఉమ్మడి టెర్మినలుకు కలుపబడి వాటి మధ్య ఒకే పొటెన్షియల్ భేధం వుంటే అవి ---------------------------------- సంధానంలో వున్నా యంటారు.

50. నిరోధాలను సమాంతర సంధానం చేసినపుడు వాటి మధ్య ఒకే --------------- వుంటుంది.

51. సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధం యొక్క వ్యుత్క్రమం ---------------- కి సమానము.

52. శ్రేణి సంధానంలో ఫలిత నిరోధము విడి నిరోధాల కంటె ---------------------

53. సమాంతర సంధానంలో ఫలిత నిరోధము విడి నిరోధాలకంటె ------------------

54. $6\,\Omega$, $12\,\Omega$ లను శ్రేణి సంధానం చేసినపుడు ఫలిత నిరోధం ----------

55. $6\,\Omega$, $12\,\Omega$ లను సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధం -----------

56. $100\,\Omega$, $1\,\Omega$ లను సమాంతర సంధానం చేసినపుడు ఫలిత నిరోధం -------------

57. నిరోధాలను శ్రేణిలో కలిపితే మొత్తం ----------------- వాటి మధ్య విభజింపబడుతుంది.

58. నిరోధాలను సమాంతరంగా కలిపితే మొత్తం ---------------- వాటి మధ్య విభజింపబడుతుంది.

59. ఒక వలయంలో మూడు నిరోధాల శ్రేణి సంధాన ఫలితం $100\,\Omega$ . రెండు నిరోధాలు $20\,\Omega$ , $30\Omega$ అయిన మూడవ నిరోధం విలువ --------------

60. బ్యాటరీ లో ------------- శక్తి ------------- శక్తిగా మారును.

61. నిరోధం గుండా విద్యుత్తు ప్రవహిస్తే ------------------- జనిస్తుంది.

62. $Q = mst$ లో S ను -------- అంటారు.

63. విశిష్టోష్ణం ప్రమాణాలు -----------------

64. ఒక నిరోధంలో విద్యుత్తు ప్రవాహం వల్ల జనించిన ఉష్ణరాశి, -------- లకు అనులోమానుపాతంలో వుండును.

65. విద్యుత్ పనిరేటుని -------------------- అంటారు.

66. సామర్థ్యానికి ప్రమాణము ------------------------

67. ఒక జౌల్ పని ఒక సెకను కాలంలో జరిగితే విద్యుత్ సామర్థ్యాన్ని ---------------------- అంటారు.

68. విద్యుత్ సామర్థ్యానికి ప్రమాణాలు ----------------------------

69. ఒక విద్యుత్ సాధనము విద్యుత్ శక్తిని వినియోగించుకొనే రేటుని దాని -------------- గా నిర్వచిస్తారు.

70. $W = JQ$ లో J ను -------------------------------- అంటారు.

71 J విలువ -------------------------------------

72. ఇళ్ళలో వినియోగించే విద్యుఛ్ఛక్తిని --------------------ల లో కొలుస్తారు.

73. 1 కిలో వాట్ అవర్ = ----------------------- వాట్ సెకనులు

74. 1 వాట్ అవర్ = ------------ వాట్ సెకనులు.

75. విద్యుత్ ప్రవహింపజేయడం వల్ల ద్రావణాలు వియోగం చెందే ప్రక్రియను --------------- అంటారు.

76. విద్యుద్విశ్లేష్యాన్ని కలిగియుండి, విద్యుద్విశ్లేషణ చేయడానికి వీలున్న పాత్రను ----------- అంటారు.

77. విద్యుద్విశ్లేషణ వల్ల విద్యుద్విశ్లేష్యం యొక్క ----------------- మారదు.

78. విద్యుద్విశ్లేషణంలో విద్యుద్విశ్లేష్యం నుండి విడుదలయ్యే అయానుల ద్రవ్యరాశి ----------------కి అనులోమానుపాతంలో వుంటుంది.

79. $m = zit$ లో $z$ ను ----------------------- అంటారు.

80. విద్యుత్ రసాయన తుల్యాంకము(e.c.e) ప్రమాణాలు -------------------

81. విద్యుద్విశ్లేష్యం గుండా ఒక కులూంబ్ ఆవేశం ప్రవహించినపుడు విడుదలయ్యే అయానుల ద్రవ్యరాశిని ---- అంటారు.

82. ఒక పరమాణువు భారం, దాని వేలెన్సీల నిష్పత్తిని -------------- లేదా -------- అంటారు.

83. $m_1 : m_2 : m_3 =$ ________________________

84. విద్యుద్విశ్లేషణ ద్వారా ఎక్కువ ధర వున్న లోహాలనున లేదా త్వరగా క్షమం గాని లోహాలను వేరే లోహంపై పల్చగా పూత పూయడాన్ని ----------------------- అంటారు.

85. విద్యుద్విశ్లేషణ పద్ధతిలో అక్షరాలు చెక్కియున్న దిమ్మెనుండి ఒక ప్రతిని తయారు చేయడాన్ని ------ అంటారు.

86. విద్యుద్విశ్లేషణ నియమాలను ప్రతిపాదించినది -----------------

87. రాగి పూతను ఏర్పరుచుటకు వాడు విద్యుద్విశ్లేష్యం -----------------------------

88. రాగి ( కాపర్ ) విద్యుత్ రసాయన తుల్యాంకము విలువ ---------------------

89. విద్యుత్ ప్రవహిస్తున్న పొడవైన వాహకానికి దగ్గరగా నున్న ఏదైనా బిందువు వద్ద అయస్కాంత ప్రేరణ ----------

90. అయస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న వాహకంపై బలం -----------------

91. అయస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న వాహకంపై పనిచేసే బలం దిశను ------------ నియమం ద్వారా తెలుసుకొనవచ్చును.

92. ఫ్లెమింగ్ ఎడమచేతి నియమము ప్రకారం వాహకంపై బలదిశ ను -------------------- చూపుతుంది.

93. విద్యుత్ ప్రవహిస్తున్న వాహకం ఒక ---------------------- లా కూడా పనిచేస్తుంది.

94. విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చేది -------------------------

95. మోటారు లోని దీర్ఘచతురస్రాకార తీగచుట్టను --------------------- అంటారు.

96. RPM యొక్క పూర్తి రూపము -----------------------------

97. మోటారులో విద్యుత్ ప్రవాహ దిశను మార్చే పరికరం ------------------------------

98. ఏకాంతర విద్యుత్ మోటార్లలో ------------------------- అవసరం ఉండదు.

99. సమ అయస్కాంత క్షేత్రంలో ఉంచిన విద్యుత్ ప్రవహిస్తున్న తీగపై --------- పనిచేయడం వల్ల అది అవిచ్ఛిన్నంగా భ్రమణం చేస్తుంది.

100. వలయంలో విద్యుత్ జనకం లేకుండా మారుతున్న అయస్కాంత క్షేత్రం నుండి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసు ఒక సామాన్య ప్రక్రియను ---------------------------------------- అంటారు.

101. దండయస్కాంతం, తీగచుట్టల మధ్య సాపేక్ష చలనం వల్ల తీగచుట్టలో --------------- ప్రేరేపించబడుతుంది.

102. తీగచుట్ట గుండా పోయే అయస్కాంత అభివాహంలోని మార్పు దానిలో -------------------- ఏర్పరుస్తుంది.

103. వలయం లోని ప్రేరిత విద్యుచ్ఛాలక బలం, ఋణాత్మకంగా మారే --------- కి సమానంగా వుంటుంది.

104. ఫారడే విద్యుదయస్కాంత ప్రేరణ నియమం ప్రకారం ప్రేరిత విద్యుచ్ఛాలక బలం = ---------------

105. వలయంలోని ప్రేరిత విద్యుత్ ప్రవాహం దానిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మార్పుని ------ దిశలో వుంటుంది.

106. ఫ్లెమింగ్ కుడిచేతి నిబంధనలో ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను సూచించే వేలు -----------------

107. యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది ----------------------

108. ------------- విద్యుదయస్కాంత ప్రేరణ అనే నియమాన్ని అనుసరించి పనిచేస్తుంది.

109. స్వయం ప్రేరకత్వం L = -----------------------------------

110. స్వయం ప్రేరకత్వం ప్రమాణాలు ------------------------

111. ఒక తీగచుట్టలోని విద్యుత్ ప్రవాహంలోని మార్పు వలన దగ్గరగానున్న మరొక తీగచుట్టలో ప్రేరిత విద్యుచ్చాలక బలం ఉత్పత్తి అవడాన్ని -------------------- అంటారు.

112. ట్రాన్స్‌ఫార్మర్ -------------------------- అనే నియమం పై ఆధారపడి పనిచేస్తుంది.

113. అన్యోన్య ప్రేరకత్వం ప్రమాణాలు ---------------------

114. విద్యుదయస్కాంత ప్రేరణ ద్వారా ఏ.సి వోల్టేజి పరిమాణాన్ని పెంచడానికి లేదా తగ్గించడానికి ఉపయోగపడే విద్యుత్ సాధనం

115. గౌణ వేష్టణం చుట్ల సంఖ్య($N_2$) ప్రధాన వేష్టణంలోని చుట్ల సంఖ్య($N_1$) కన్నఎక్కువ వుంటే ఆ ట్రాన్స్‌ఫార్మర్ ని --అంటారు.

116. స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్ లో నిర్గమ వోల్టేజి నివేశ వోల్టేజి కన్న -------------------- వుంటుంది.

117. గౌణ వేష్టణంలోని చుట్ల సంఖ్య ప్రధాన వేష్టణం లోని చుట్ల సంఖ్య కన్న తక్కువ వుంటే ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ని --- అంటారు.

118. స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్ లో నిర్గమ వోల్టేజి నివేశ వోల్టేజి కన్న ---------------- వుంటుంది.

119. ట్రాన్స్‌ఫార్మర్ సూత్రం -------------------------------

120. అధిక వోల్టేజిని తక్కువ విద్యుత్ ప్రవాహంతో సరఫరా చేయడం వల్ల ----------------- తగ్గించవచ్చు.

121. ఒక ప్రదేశంలోని అధిక వోల్టేజిని సరఫరా చేసే విద్యుత్ వ్యవస్థని ------------- అంటారు.

122. ట్రాన్స్‌ఫార్మర్ లో విద్యుత్ సామర్థ్య దుర్వ్యయాలను తగ్గించడానికి ----------------- వాడుతారు.

123. వాహకపు విశిష్ట నిరోధం$\Gamma$ = -------------------------

124. ఒక హీటరు మీద 1000 W అని గుర్తించబడినది. అయిన ఒక గంటలో అది ఖర్చుచేయు శక్తి----------------------

125. విద్యుత్ పని ఉత్పత్తి చేసే ఉష్ణరాశి Q = ------------------------------------------

## జతపరుచుము

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. విద్యుత్ ప్రవాహం | ( ) | A) ఓమ్ మీటర్ | 6. విద్యుత్ ప్రవాహం | ( ) | A) వోల్టులు |
| 2. పొటెన్షియల్ భేధం | ( ) | B) ఓమ్ | 7. విద్యుత్ పొటెన్షియల్ | ( ) | B) ఆంపియర్ సెకను |
| 3. విద్యుత్ నిరోధం | ( ) | C) మో/మీటర్ | 8. బ్యాటరీ | ( ) | C) టాప్‌కీ |
| 4. వాహకత్వం | ( ) | D) ఆంపియర్ | 9. విద్యుత్ వలయాన్ని జత చేయుట | ( ) | D) ఆమ్మీటర్ |
| 5. విశిష్టనిరోధం | ( ) | E) ఓల్ట్ | 10. విద్యుదావేశానికి ప్రమాణాలు | ( ) | E) విద్యుత్ జనకం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 11. కమ్యుటేటర్ | ( ) | A) రసాయన శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుట | 16. ఆమ్మీటరు | ( ) | A) లోహ వాహకాలు |
| 12. డైనమో | ( ) | B) యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చుట | 17. వోల్ట్ మీటరు | ( ) | B) అర్ధ వాహకాలు |
| 13. మోటారు | ( ) | C) పరస్పర ప్రేరణ | 18. నిరోధము | ( ) | C) విద్యుత్ ప్రవాహము |
| 14. ట్రాన్స్‌ఫార్మర్ | ( ) | D) విద్యుత్ శక్తిని యాంత్రిక శక్తిగా మార్చుట | 19. రేఖీయ వాహకాలు | ( ) | D) ఓములు |
| 15. బ్యాటరీ | ( ) | E) విద్యుత్ ప్రవాహ దిశను మార్చుట | 20. అ ఓమీయ వాహకాలు | ( ) | E) పొటెన్షియల్ భేధం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 21. ఉష్ణ యాంత్రిక తుల్యాంకము | ( ) | A) కిలోవాట్ అవర్ | 26. బ్యాటరీ | ( ) | A)  |
| 22. విద్యుత్ సామర్థ్యం | ( ) | B) జౌళ్ళు / కెలొరి | 27. నిరోధం | ( ) | B)  |
| 23. విద్యుత్ వినియోగం | ( ) | C) వాట్ | 28. టాప్ కీ | ( ) | C) |
| 24. విద్యుత్ రసాయన తుల్యాంకం | ( ) | D) కెలొరి | 29. ఆమ్మీటర్ | ( ) | D) |
| 25. ఉష్ణం కొలిచేది | ( ) | E) గ్రామ్ / కులూంబ్ | 30. వోల్టుమీటర్ | ( ) | E)  |

| | | | | |
|---|---|---|---|---|
| 31. | శ్రేణి సంధానంలో ఫలిత నిరోధం | (   ) | A) | $1/R = 1/R_1 + 1/R_2 + 1/R_3 +$ -------- |
| 32. | సమాంతర సంధానంలో ఫలిత నిరోధం | (   ) | B) | ఆంపియర్‌లు |
| 33. | విద్యుత్ ప్రమాణం | (   ) | C) | ఓమ్‌లు |
| 34. | నిరోధం | (   ) | D) | $R = R_1 + R_2 + R_3 +$ -------- |
| 35. | ఓమ్ సూత్రము | (   ) | E) | $V = iR$ |

| | | | | |
|---|---|---|---|---|
| 36. | పని | (   ) | A) | $36\times10^5$జౌళ్ళు |
| 37. | 1 కిలో వాట్ | (   ) | B) | $10^6$వాట్స్ |
| 38. | 1 మెగా వాట్ | (   ) | C) | 4.18జౌళ్ళు / కెలొరి |
| 39. | జౌల్ స్థిరాంకము | (   ) | D) | $i^2Rt$ |
| 40. | 1 కిలో వాట్ అవర్ | (   ) | E) | 1000 వాట్స్ |

## జవాబులు

1) స్థిర విద్యుత్ 2) విద్యుత్ ప్రవాహము 3) ఆంపియర్లు 4) అమ్మీటరు 5) $q/t$ 6) వోల్టు 7) $V = W/q$ 8) వోల్టేజి 9) ధనావేశ 10) వోల్టు 11)  12) శ్రేణి సంధానము 13) శ్రేణి 14) విడి పొటెన్షియల్ భేధాల 15) టాప్ కీ 16) గరిష్ట పొటెన్షియల్ బేధము 17) 4.5 వోల్టులు 18) 2 వోల్టులు 19) 0.3 ఆంపియర్లు 20) వోల్ట్ మీటర్ 21) విద్యున్నిరోధము 22) నిరోధకం 23) వాహకత్వం 24) వ్యతిరేకం 25) ఓమ్ 26)  27) అనులోమానుపాతం 28) ఓమ్ 29) నిరోధం 30) ఓమీయ వాహకాలు 31) లోహాలు 32) సరళరేఖ 33) రేఖీయ వాహకాలు 34) అ ఓమీయ వాహకాలు 35) వక్ర రేఖ 36) విద్యుద్విశ్లేష్యాలు, అర్ధ వాహకాలు 37) రియోస్టాటు 38)  39) అనులోమానుపాతం 40) విలోమానుపాతం 41) విశిష్ట నిరోధం 42) ఓమ్ మీటరు 43) వాహకత్వం 44) మో/మీటరు 45) శ్రేణి 46) $V = V_1 + V_2 +$-- 47) విద్యుత్ ప్రవాహం 48) విడి నిరోధాల మొత్తానికి 49) సమాంతర 50) పొటెన్షియల్ భేధం 51) విడి నిరోధాల వ్యుత్క్రమాల మొత్తానికి 52) ఎక్కువ 53) తక్కువ 54) 18 ఓమ్‌లు 55) 4 ఓమ్‌లు 56) 0.99 ఓమ్‌లు 57) పొటెన్షియల్ భేధం 58) విద్యుత్ 59) 50 ఓమ్‌లు 60) రసాయన శక్తి, విద్యుత్ 61) ఉష్ణం 62) విశిష్టోష్ణం 63) కెలోరీ/గ్రా$^0$సెంటిగ్రేడు 64) కరంటు వర్గం ($i^2$), నిరోధం (R), కాలం (t) 65) విద్యుత్ సామర్ధ్యం 66) జౌల్ / సెకను లేదా వాట్ 67) వాట్ 68) వోల్టు ఆంపియర్ లేదా వాట్ 69) వాటేజ్ 70) ఉష్ణ యాంత్రిక తుల్యాంకము 71) 4.18 జౌ/ కె 72) కిలోవాట్ అవర్ 73) $36\times10^5$ 74) 3600 75) విద్యుద్విశ్లేషణం 76) వోల్టామీటరు 77) గాఢత 78) దానిగుండా ప్రవహించే విద్యుత్తు, ప్రవహించిన కాలము 79) విద్యుత్ రసాయన తుల్యాంకం 80) గ్రామ్ / కులూంబ్ 81) విద్యుత్ రసాయన తుల్యాంకం 82) తుల్యాంక భారం 83) $z_1 : z_2 : z_3$ or $E_1 : E_2 : E_3$ 84) ఎలక్ట్రో ప్లేటింగ్ 85) ఎలక్ట్రో టైపింగ్ 86) ఫారడే 87) కాపర్ సల్ఫేట్ 88) 0.0003294 గ్రామ్/కులూంబ్ 89) $B = \mu_0/2\pi \times i/R$ 90) $F = ilB$ 91) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన 92) బొటనవేలు 93) అయస్కాంతం 94) విద్యుత్ మోటారు 95) ఆర్మేచర్ 96) Rotations Per Munuite 97) కామ్యుటేటర్ 98) కామ్యుటేటర్ 99) టార్క్ 100) విద్యుదయస్కాంత ప్రేరణ 101) విద్యుత్ 102) ప్రేరిత విద్యుచ్ఛాలక బలం 103) అయస్కాంత అభివాహానికి 104) $-N(d\phi_B/dt)$ 105) వ్యతిరేకించే 106) మధ్యవేలు 107) డైనమో 108) డైనమో 109) $-\varepsilon/(di/dt)$ 110) హెన్రీ 111) అన్యోన్య ప్రేరణ 112) అన్యోన్య ప్రేరణ 113) హెన్రీ 114) ట్రాన్స్‌ఫార్మర్ 115) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్ 116) ఎక్కువ 117) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్ 118) తక్కువ 119) $V_2/V_1 = n_2/n_1 = i_1/i_2$ 120) విద్యుత్ సామర్థ్య దుర్వ్యయాలను 121) పవర్ గ్రిడ్ 122) ఇనుప కోర్ 123) $RA/l$ 124) 1 కిలో వాట్ అవర్ 125) $Q = i^2Rt/j$

## జతపరుచుట

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) D | 2) E | 3) B | 4) C | 5) A | 21) B | 22) C | 23) A | 24) E | 25) D |
| 6) D | 7) A | 8) E | 9) C | 10) B | 26) B | 27) E | 28) A | 29) C | 30) D |
| 11) E | 12) B | 13) D | 14) C | 15) A | 31) D | 32) A | 33) B | 34) C | 35) E |
| 16) C | 17) E | 18) D | 19) A | 20) B | 36) D | 37) E | 38) B | 39) C | 40) A |